వినుఁ మీ సంసారం బను
వననిధిలో మునిఁగి కర్మవాంఛలచే వే
దనఁ బొందెడు వానికి వి (1.131)
ష్ణుని గుణవర్ణనము తెప్ప సుమ్ము మునీంద్రా

# పోతన భాగవతం

## పద్యం 54

నిగమములు వేయుఁ జదివిన
సుగమంబులు గావు ముక్తి సుభగత్వంబుల్
సుగమంబు భాగవతమను (1.61)
నిగమంబుఁ బఠింప ముక్తి నివసనము బుధా

భక్తి గలుగ రజస్తమోగుణ ప్రభూతంబులైన
కామలోభాదులకు వశంబుగాక చిత్తంబు సత్త్వగుణంబునఁ బ్రసన్నంబగుఁ;
బ్రసన్న మనస్కుండైన ముక్త సంగుండగు;
ముక్త సంగుండైన నీశ్వర తత్త్వజ్ఞానంబు సిద్ధించు;

(1.58)

(ఖాళీలో/వెనుక పద్యమును మరల వ్రాయుము/Use space to write padyam again)

భక్తి గలుగ రజస్తమోగుణ ప్రభూతంబులైన కామలోభాదులకు వశంబుగాక చిత్తంబు సత్త్వగుణంబునఁ బ్రసన్నంబగుఁ బ్రసన్న మనస్కుండైన ముక్త సంగుండగు ముక్త సంగుండైన నీశ్వర తత్త్వజ్ఞానంబు సిద్ధించు (1.58)

| పదములు | సాధన |
|---|---|
| | సోమ (Mon) 1 2 3 4 5 6 7 8 9 10 |
| | మంగళ (Tue) 1 2 3 4 5 6 7 8 9 10 |
| | బుధ (Wed) 1 2 3 4 5 6 7 8 9 10 |
| | గురు (Thu) 1 2 3 4 5 6 7 8 9 10 |
| | శుక్ర (Fri) 1 2 3 4 5 6 7 8 9 10 |
| (పద్యమునుండి కొన్ని ముఖ్యమైన/కష్టమైన పదములను వ్రాయుము. *Write in the box important/difficult words from padyam.*) | (సాధన చేసిన ప్రతిసారి గుర్తు పెట్టుము. *Tick every time you practice.*) |

ధనము వీథిఁబడిన దైవవశంబున, నుండుఁ బోవు మూలనున్ననైన, నడవి రక్షలేని యబలుండు వర్ధిల్లు, రక్షితుండు మందిరమునఁ జచ్చు (7.49) నీ పాదాబ్జము బ్రహ్మపూజ్యము... (1.249)

ఎఱుక గలవాఁడు హరిసేవకుం బ్రయత్నంబు సేయందగుఁ; గాలక్రమంబున సుఖ దుఃఖంబులు ప్రాప్తంబు లయినను హరిసేవ విడువం దగదు; (1.101) పరులెవ్వరు? దా మెవ్వరు?... (7.69)

విశ్వజన్మస్థితి విలయంబు లెవ్వనివలన నేర్పడు.... అతనిఁ గోరి చింతించెద (1.34) పలికెడిది భాగవతమఁట, పలికించెడి వాఁడు... (1.18)